


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 17-09-2025 సంపుటి : 07 సంచిక : 128 పేజీలు : 8 వెల : రూ 3-00


# మోదీ పుట్టినరోజున బిహార్‌లో చలో జీతే హై చిత్ర ప్రదర్శన



పాట్నా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17న తన 75వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో దేశవ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకూ సేవాకార్యక్రమాలు నిర్వహించనుంది. బిహార్ బీజేపీ యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన 'చలో జీతే హై' చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు రెండువారాల సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టలు నిర్వహించనుంది.ప్రధాని మోదీ బాల్యం నేపథ్యంలో రూపొందిన 'చలో జీతా హై' చిత్రాన్ని ప్రధాని పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా (ప్రదర్శించనున్నట్టు కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. ఇందుకోసం ఎల్ఈడీలు అమర్చిన 243 వాహనాలను సిద్ధం చేశామని చెప్పారు. 'ఇది కేవలం సినిమా కాదు, ప్రధాని బాల్యానికి చెందిన వాస్తవచిత్రం. పేదరికాన్ని ఆయన చూశారు. తన తల్లి వేరేవాళ్ల ఇళ్లలో పాత్రలు తోమడం, ఎంతో కష్టపడటం చూశారు. పేద ప్రజల బాధలేమిటో ఆయనకు బాగా తెలుసు' అని నిత్యానంద రాయ్ చెప్పారు.హిందీలో రూపొందించిన 'చలో జీతే హై' షార్ట్ ఫిల్మ్‌కు మంగేష్ హడవాలే దర్శకత్వం వహించారు. మహావీర్ జైన్, భూషణ్ కుమార్ నిర్మించారు. ఈ చిత్రం 2018 జూలై 11న విడుదలైంది. బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది.




# వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు.మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు.




అమరావతి,సెప్టెంబరు16:రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలుజారీచేశారు ఏపీసచివాలయంలో రెవెన్యూ, భూములు,ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సు జరిగింది. ఈ సదస్సులోఅధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగాఉన్నాయని వివరించారు.గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.జీఎస్టీ 2.0 సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏడాది కలుగుతుందని పేర్కొన్నారు. పన్నుల తగ్గింపుపై ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. గ్రామస్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను ప్రజలకు తెలిసేలా ఓ ప్రకటన జారీ చేస్తామని వివరించారు. జీవిత భీమా, ఆరోగ్య భీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదని స్పష్టం చేశారు. యూనివర్సల్ హెల్త్ కార్డుపై ఏమేరకుప్రయోజనంకలుగుతుందోఅంచనావేయాలని సూచించారు సీఎంచంద్రబాబు.జీఎస్టీ పన్నుల తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సెప్టెంబరు 22వతేదీనుంచిఅక్టోబరు 22వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులుపాల్గొనేలాకార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జిల్లాల నుంచి జీఎస్టీ, పన్ను ఆదాయాలు ఎలా ఉన్నాయన్న విషయంపై కూడా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉన్నాయో అంచనా వేస్తామని చెప్పుకొచ్చారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలని మార్గనిర్దేశం చేశారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి రావాలని పేర్కొన్నారు. రూ.1000 కోట్ల రెవెన్యూను ప్రభుత్వం కోల్పోయి ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తోందని వెల్లడించారు. ఇలాంటి అంశాల్లో ప్రజలు సంతృప్తి చెందేలా అధికారుల పనితీరు ఉండాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

# సచివాలయంలో కలెక్టర్లు - ఎస్పీలు కీలక చర్చలు

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-:రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజు శాంతి భద్రతల అంశంపై అత్యంత కీలక చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా , జిల్లా ఎస్పీ సునీల్ షెరానా పాల్గొని తమ సూచనలు, సమగ్ర నివేదికలను సమర్పించారు.రాష్ట్ర స్థాయి శాంతి




భద్రతా సమీక్షలో నంద్యాల జిల్లా అధికారుల చురుకైన భాగస్వామ్యం ప్రాధాన్యం సంతరించుకుంది






# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం..

## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



హైదరాబాద్,సెప్టెంబరు16: హైదరాబాద్ మెట్రో )లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం . ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

బుధవారం 17-09-2025

## మణిపూర్ లో మార్పు సాధ్యమేనా

మణిపూర్‌లో కుకీ, మైతీ తెగల మధ్య రెండేళ్లుగా సాగుతున్న ఘర్షణ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు తెగల మధ్య ఘర్షణ కారణంగా అల్లర్లు చెలరేగిన తర్వాత మోదీ మణిపూర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని మోదీ చెప్పడం ముదావహం. అల్లర్లలో అట్టుడికిన మణిపూర్‌లో రెండేళ్ల తరువాత పర్యటిస్తున్న ప్రధాని మోదీకి తమ గోడును వెళ్లబోసుకున్నారు స్థానికులు. అల్లర్ల కారణంగా సర్వం కోల్పోయామని ప్రధానికి వెల్లడించారు బాధితులు. స్కూళ్లు మూతపడడంతో విద్యకు దూరమయ్యామని చిన్నారులు ప్రధాని మోదీ ముందు కంటతడి పెట్టారు. చిన్నారుల బాధను చూసి మోదీ చలించిపోయారు.. మణిపూర్ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని , మోదీ మీకు అండగా ఉంటాడని వాళ్లను భరోసా ఇచ్చారు. శాంతి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మణిపూర్ ప్రజలకు కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మోదీ.కుకీలు ఎక్కువగా ఉ ండే చురాచంద్‌పూర్, అలాగే మైతీలు ఎక్కువగా ఉండే ఇంఫాల్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో మాట్లాడారు. తొలుత చురాచంద్‌పూర్‌లో 7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, తర్వాత ఇంఫాల్‌లో 1,200 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇంఫాల్, చురాచంద్‌పూర్ సభలు పరిశీలించి చూస్తే.. మ ణిపూర్‌లో శాంతి చేకూరాలన్న మాటలు మోదీ నోట వినిపించాయి.నిత్యం ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను మళ్లీ శాంతికి, అభివృద్ధికి చిహ్నంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మోదీ స్పష్టం చే శారు. రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారిని ఆదుకుంటామని ప్రధాని సభా వేదికగా ప్రకటించారు. రూ. 7వేల కొత్త ఇండ్లను కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్టు పే ర్కొన్నారు.అంతేకాదు కేంద్రం ఇటీవలే రూ.3 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం తెలిపిందని.. ఇందులో నిరాశ్రయుల కోసమే ప్రత్యేకంగా 500 కోట్లు కేటాయించామని తెలిపారు. మొత్తంగా చూసుకుంటే మణిపూర్ బాధితులను ఆదుకునేందుకు, శాంతిని నెలకొల్పేందుకు, అభివృద్ధి ప నులు సక్రమంగా జరిగేందుకు కేంద్రం అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తుందని భరోసానివ్వడం కొత్త ఆశలను చిగురించేలా చేస్తోంది.అయితే మోదీ పర్యటనకు ముందే మణిపూర్‌లో ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లకుండా శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడానికి చర్చల పరిష్కారం అవసరమని కుకీ తిరుగుబాటు గ్రూపులు, కేంద్ర ప్రభుత్వం భావించాయి. సెప్టెంబర్ 4న ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో మణిపూర్‌లోని కీలకమైన జా తీయ రహదారి తిరిగి తెరిచేందుకు కుకీలు అంగీకరించారు.రాష్ట్రానికి జీవనాధారామైన ఈ జాతీయ రహదారిని ప్రయాణికులు, సరుకు రవాణా కోసం తెరిచేందుకు కుకీ, జో తెగలు నిర్ణయం తీసుకున్నాయి. మ ణిపూర్‌లోని రెండు డజన్లకు పైగా ఉన్న కుకీ, జో, హ్మార్ తిరుగుబాటు గ్రూపులకు చెందిన రెండు సంయుక్త సంస్థలతో వివాదాస్పదమైన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్ఎస్‌వో) ఒప్పందాన్ని పునరుద్ధరించడం మ ణిపూర్‌లో శాంతికి ఊతం కల్పించినట్లయిందిరెండేళ్ల క్రితం మైతీలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న రాష్ట్ర హైకోర్టు ప్రతిపాదనను కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఈ అల్లర్లలో ఇప్పటివరకు 260 మందికి పైగా మరణించగా.. 40 వేల మంది కుకీలు, 20 వేల మంది మైతీలు నిరాశ్రయులయ్యారు.ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రపతి పాలనలో మగ్గుతున్న మణిపూర్‌లో రెండేళ్ల తర్వాత మోదీ పర్యటించడాన్ని విపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. సందేశాలు మాత్రమే గాయాలను మాన్పలేవు. వేళ్లూనుకొని ఉన్న వైరాలు ఒక చిన్న నిప్పురవ్వతో మారణకాండకు దారితీస్తున్న తరుణంలో, వైషమ్యాలను, అపనమ్మకాలను నిర్మూలించడానికి ఒక నిరంతర సానుకూల చర్యలు అవశ్యం. మొన్నటిదాకా ఒకరినొకరు చంపుకున్న వారంతా ఇకపై ఒక్కటి కావాలన్న ఆకాంక్ష మంచిదే కానీ, అందుకు బాటలు వేయాల్సిన బాధ్యత పాలకులదే. 29 నెలల నిరంతర అగ్గికి ప్రజలే కారణమన్నట్టుగా, మార్పు వారిలోనే రావాలన్నట్టుగా వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇక్కడ అగ్గిరేగింది అభివృద్ధికోసం కాదు. అప్పటికే కుకీజోలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ పలు కక్షపూరితమై నిర్ణయాలు చేయడం, మీతీలకు ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర హైకోర్టు సానుకూలంగా స్పందించడం కుకీల ఆగ్రహానికి కారణం. వారు నిరసన చేపడితే, మీతీలు దాడులు చేసి పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చేశారు. హింస దురదృష్టకరమని ప్రధాని అనడం బాగుంది కానీ, అది దురుద్దేశపూరితమైనదని ఆయనకు తెలియకపోదు. భావితరాలకు ద్రోహం చేసింది ప్రజలు కాదు, తమవారేననీ ఆయనకు తెలుసు. నిప్పంటుకున్న క్షణం నుంచి మీతీ బీరేన్ దానిని ఆర్పడానికి ప్రయత్నించకపోగా, తన చర్యలు, చేష్టలతో మరింత ఎగదోశాడనడానికి సుప్రీంకోర్టుకు చేరిన ఆడియో టేపులే నిదర్శనం. చివరకు తీవ్రవాద గ్రూపులు సైతం తమను తాము ప్రజారక్షకులుగా అభివర్ణించుకుంటూ రంగంలోకి దిగి, ఎదుటి తెగవారిని ఊచకోతకోసే పరిస్థితులు దాపురించాయి. పోలీసుల ఆయుధాలు విద్రోహుల చేతుల్లోకి పోయాయి. మీతీ బీరేన్‌ను తప్పించనంతవరకూ శాంతిసాధ్యం కాదని తెలిసికూడా ఢిల్లీపెద్దలు ఆయనను అడ్డగోలుగా సమర్థించారు, పాపంలో తామూ భాగస్వాములైనారు. సర్కారు ఇక కూలిపోకతప్పదన్న ఆఖరుక్షణంలో మాత్రమే బీరేన్‌ను తప్పించి, రాష్ట్రపతిపాలన ద్వారా రాష్ట్రం చేజారిపోకుండా చూసుకున్నారు. అడపాదడపా అగ్గిరేగుతున్నప్పటికీ, మొత్తంగా ఇప్పుడు పరిస్థితులు కాస్తంత గాడినపడిన మాట నిజం.

# నెరవాటి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీ మరణం: వైద్యులు వివరణ

## చికిత్సలో నిర్లక్ష్యం లేదని వైద్యుల అభ్యర్ధన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-: నంద్యాల నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో సెప్టెంబర్ 12?13 తేదీల్లో హాబీబా (20) అనే గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో మరణించిన ఘటనపై ఆసుపత్రి వైద్యులు వివరించారు.నెరవాటి ఆసుపత్రి డాక్టర్ వినోద్ కుమార్ మరియు డాక్టర్ ఫాతిమా మీడియాతో మాట్లాడుతూ, గర్భిణీ హాబీబాను 12వ తేదీ రాత్రి సాధారణ ప్రసవానికి అడ్మిట్ చేసినట్లు చెప్పారు. సాధారణ ప్రసవం సాధ్యం కాకపోవడంతో, 13వ తేదీ సాయంత్రం సిజేరియన్ ఆపరేషన్ ద్వారా శిశువును బయటకు తీసారు.ఆపరేషన్ అనంతరం తల్లి అకస్మాత్తుగా ఆయాసపడగా, వెంటనే రక్తం, అవసరమైన ఇంజక్షన్లు ఇవ్వడం, ఐసీయూకి తరలించడం వంటి తక్షణ చర్యలు తీసుకున్నట్టు వైద్యులు తెలిపారు. ఐసీయూకి వైద్యుల అన్ని ప్రయత్నాలపై కూడా, రోగి పరిస్థితి తీవ్రమై మరణానికి కారణమైందని వివరించారు.డాక్టర్ ఫాతిమా, ఎంబిబీఎస్ ఎండి గైనకాలజీ నిపుణురాలు, అనుభవజ్ఞురాలిగా, నంద్యాలో అనేక సంతానలేమి, ప్రసవ చికిత్సలు నిర్వహించారని ఆసుపత్రి వెల్లడించింది. వైద్యుల ప్రకారం, ఈ ఘటనా సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం లేనట్లుగా, అన్ని వైద్య చర్యలు సమయానికి తీసుకోవడం జరిగింది.ఇందుకు సంబంధించిన వ్యాఖ్యలో, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ "వైద్యులు రోగుల ఆరోగ్య కాపాడేందుకు శ్రేష్టమైన ప్రయత్నాలు చేస్తారు. గర్భిణీ స్త్రీల పరిస్థితి ఏకకాలంలో అత్యంత జాగ్రత్త అవసరమవుతుంది. వైద్యులపై దాడులు, ఆసుపత్రి సదుపాయాల ధ్వంసం సరికాదు'' అన్నారు .వైద్యులు రోగి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, చట్టపరమైన మార్గం తప్ప మరేదీ అవసరం లేకుండా ఉందని అభ్యర్ధించారు.

# కాంగ్రెస్ టీఆర్ఎస్ రజాకార్ల పార్టీలు.

## విలీనం, ప్రజాపాలన కాదు ముమ్మాటికి విమోచనమే..

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ..

జగిత్యాల సెప్టెంబర్ 16, :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న 17 సెప్టెంబర్ రోజును ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించడం సిగ్గుచేటని తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రజలను అవమానించడమేనని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. మంగళవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ పార్టీగా ఉన్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నైజాం పాలనలో హైద్రాబాద్ సంస్థానంలో ఉన్న కర్ణాటక,మహారాష్ట్రలోని జిల్లాలో అక్కడి ప్రభుత్వాలు ఆయా జిల్లాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నప్పుడు తెలంగాణలో ఎందుకు జరపరని మాట్లాడిన బిఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చాక మాట మార్చి నిజాం కింగ్ అని పొగిడి కేవలం ఎంఐఎం పార్టీకి భయపడి విలీన దినోత్సవంగా జరిపారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతు ఎంఐఎం పార్టీకి తలొగ్గుతూ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. విలీనం అంటే రెండు రాజ్యాలు పరస్పర అంగీకారంతో కలిసి పోవడమని ప్రజాపాలన అంటే ప్రజలు మెచ్చిన విధంగా పరిపాలించడమని అన్నారు.కానీ నైజాం పాలన నిరంకుశ పాలన అని మతోన్మాది ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్లు హిందూ స్త్రీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు,దోపిడీలు చేశారని భర్తలను కట్టేసి వారి ముందే భార్యలను మానభంగాలు చేశారని ఎదిరించిన భర్తలను తుపాకీ తూటాలకు బలి చేశారని భార్యల ముందే భర్తలను ఉరితీసారని అన్నారు.బతుకమ్మ పండుగకు హిందూ స్త్రీలను వస్త్ర వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించి పైశాచిక ఆనందాన్ని పొందిన రజాకార్ల పాలన ప్రజాపాలన ఎలా అవుతుందని ప్రశ్నించారు.అందుకుగాను తెలంగాణ ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని అన్నారు.నైజాం దుచ్చర్యలను నిరసిస్తూ అప్పటి కేంద్రహోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరిస్తూ లేఖలు రాస్తే అప్పటి నైజాం ఒప్పుకోనందున తెలంగాణ రాష్ట్రంపైకి భారత సైన్యాన్ని పంపి తెలంగాణ ప్రాంతాన్ని నాలుగు వైపులా ముట్టడిస్తే సైనిక చర్యకు భయపడ్డ నైజాము సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు లొంగిపోయారని అన్నారు.కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రాజకీయ పార్టీలు కాదని అవి రజాకార్ల పార్టీలని ఎద్దేవాచేశారు.తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి భారతదేశంలో కలిపి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను పీల్చుకునే విధంగా విజయం సాధించిన రోజు ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమేనని కాబట్టి విమోచన దినోత్సవంగానే అధికారికంగా జరపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు వరద రాము బిజెవైయం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్‌రెడ్డిది ప్రజాపాలనా.. కమీషన్‌ల పాలనా..? : విద్యార్థి సంఘాలు

హనుమకొండ చౌరస్తా : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కమిషన్‌ల పాలనలా ఉన్నదని కేయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్‌రెడ్డి సర్కారు చెలగాటమాడుతోందని, వెంటనే అన్ని కోర్సులకు సంబంధించిన పెండింగ్ రీయింబర్స్?మెంట్ బకాయిలను చెల్లించాలని కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య ప్రాంగణం వద్ద కేయూ ఐక్యవిద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బొచ్చు తిరుపతి, ఆరెగంటి నాగరాజు, దొగ్గెల తిరుపతి, మర్రి మహేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీల్లోని కాలేజీల్లో అన్ని కోర్సులకు సంబంధించి విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.8500 కోట్లను చెల్లించకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుందని విమర్శించారు. ఒక పక్క బడ్జెట్ లేదంటూనే మూసీ ప్రక్షాళన, ప్రాజెక్టుల పేరు మీద వేలకోట్ల రూపాయలు కేటాయించే రేవంత్‌రెడ్డి.. తన వద్ద ఉన్న విద్యాశాఖకు సంబంధించిన పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్?మెంట్ దారుణమన్నారు.రేవంత్ సర్కారు తీరుతో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ప్రభుత్వం.. ప్రైవేటు కాలేజీల యజమాన్యంతో మాట్లాడి రూ.600 కోట్లు దసరా తర్వాత, మరో రూ.600 కోట్లు దీపావళి తర్వాత ఇస్తామని ఒప్పించిందని, కానీ వారు విడుదల చేస్తామన్న రూ.600 కోట్లు విద్యార్థి లోకానికి న్యాయం జరిగేలా లేవని చెప్పారు. వెంటనే రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూ.8500 కోట్లు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11 యూనివర్సిటీలలోని విద్యార్థులను ఏకంచేసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో రిసెర్చ్ స్కాలర్ కీతపాక ప్రసాద్, కదికొండ తిరుపతి, విద్యార్థి సంఘాల నాయకులు బొట్ల మనోహర్, ఎల్తూరి సాయి, ఉప్పుల శివ, కుమ్మరి శ్రీనాథ్, పెండేలా రాకేష్, బొక్క ప్రవర్ధన్, చింతం అంజనేయులు, శ్రీదేవి స్రవంతి, పట్ట శేఖర్, ఓర్స్?చిరంజీవి పాల్గొన్నారు.

# నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె మూడు రోజులపాటు పెన్‌డౌన్

## ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-:నంద్యాల దస్తావేజు లేఖర్లు ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మూడు రోజులపాటు పెన్‌డౌన్ సమ్మెకు దిగుతున్నారు. ఈ సమ్మె సెప్టెంబర్ 18వ తేదీగురువారంనుండి 20వ తేదీ శనివారం వరకు వరుసగా మూడు రోజులు కొనసాగనుంది.నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫరూక్, కార్యదర్శి రమేష్ వెల్లడిస్తూ ? ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న రిజిస్ట్రేషన్ 2.0 విధానం కారణంగా లావాదేవీలు తీవ్ర ఆటంకానికి గురవుతున్నాయని,ఆధార్‌ఓటీపీ, మొబైల్ ఓటీపీ, పీడీఎఫ్ ఫీడింగ్ సమస్యలుప్రైవేట్‌అటెండెన్స్‌వంటిఇబ్బందులుప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు పెద్ద అడ్డంకిగా మారాయని తెలిపారు."ప్రభుత్వం ఈ సమస్యలను తక్షణం పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు మాలిక్, శివరాం, సంజీవ రావ్, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# "కట్నం వేధింపులు భార్య ఆత్మహత్య"

## భర్తకు జైలు శిక్ష, జరిమానా విధించిన నంద్యాల కోర్టు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరి, 2006 లో అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం చాగల్లు గ్రామానికి చెందిన కనకం కృష్ణయ్యతో వివాహం జరిగింది. మొదట 12 ఏళ్లు బాగానే గడిచినా, గత నాలుగేళ్లుగా భర్త కృష్ణయ్య, అతని తమ్ముడు నారాయణ కలిసి అదనపు కట్నం కోసం వేధించేవారు.ఆ వేధింపులు తట్టుకోలేక 2022 మార్చి 4న రాజేశ్వరి స్వగ్రామంలో విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. తాడిపత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీనిపై ఆమె తండ్రి నంద్యాల గోపాల్ ఫిర్యాదు చేయడంతో, కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఎస్సై కె.ఎన్. హరినాథ్ రెడ్డి కేసు నమోదు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసు విచారణలో అదనపు పిపి మోతిలాల్ నాయక్ వాదనలు వినిపించగా, నంద్యాల ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి తంగమణి గారు తీర్పు వెలువరించారు. ముద్దాయి కనకం కృష్ణయ్యకు 498 ఏ. ఐపీసి కింద 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.2000 జరిమానా మరియు 306 ఐపీసీ కింద 7 ఏళ్ల జైలు శిక్ష, రూ.2000 జరిమానా విధించారు.

# రైతుల కోసం ఆధునిక పంట సాగు శిక్షణ

## మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. రైతులు ఆధునిక పద్ధతులు, సురక్షిత ఎరువుల వాడకం, నాణ్యమైన దిగుబడుల కోసం శిక్షణ పొందారు.జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య రైతులకు వరి పంటలో ఎరువుల సరైన మోతాదు, ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్ ఉపయోగించాలి అని వివరించారు. నానో యూరియా, నానో డీ.ఏ.పి వాడకం ద్వారా భూమి కాలుష్యం తగ్గి, పంట నాణ్యత పెరుగుతుందని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు రైతులను రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడులు పొందగలమని ప్రేరేపించారు. ఎరువుల అధిక వాడకం భూమి సామర్థ్యాన్ని తగ్గించి, పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని సూచించారు. రైతులు తప్పనిసరిగా పంటలను నమోదు చేయించుకోవాలని, సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని హైలైట్ చేశారు.కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలలింగమయ్య, శ్రీధర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక, సాలమ్మ మరియు పలు రైతులు పాల్గొన్నారు.

# మళ్లీ రుషికొండ ప్యాలెస్ ట్రిక్స్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 16,రుషికొండ ప్యాలెస్‌పై వైసిపి పొలిటికల్ గేమ్ మొదలుపెట్టింది.. రుషికొండకు సంబంధించి నిన్న మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం వైసీపీ అధ్యక్షుడితో పాటు, నాయకులపైన ఎన్ని విమర్శలు చేసిన వారు సైలెంట్ గా గడిపేశారు.. పార్టీ అధినేత ఆలోచనో లేదా నాయకుల సొంత నిర్ణయాలో తెలియదు కానీ వాయిస్ పెంచుతున్నారు. రిషికొండ ప్యాలెస్ ను ముందు పెట్టి వైసీపీపై ముప్పేట దాడి చేస్తున్న కూటమి పార్టీలను రుషికొండ ప్యాలెస్ వినియోగంపై సలహాలిస్తూనే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకునే ఆలోచనను ఆయుధాలుగా మలుచుకుని వైసీపీ వాయిస్ పెంచి రివర్స్ కౌంటర్ ఇస్తుంది.. కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తున్న రిషికొండ ప్యాలెస్, మెడికల్ కాలేజీలను ఆయుధాలుగా మార్చుకోవడం వెనక వైసీపీ ప్లాన్ ఏంటి? రుషికొండపై ఎదురు దాడి మొదలుపెట్టిన వైసీపీ. రుషికొండ ప్యాలెస్‌కు సంబంధించి కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురుదాడి మొదలుపెట్టింది.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ దానిపై క్రియాశీలక పోరాటం చేయడం స్టార్ట్ చేసింది.. ఇప్పటివరకు కూటమి నాయకుల మీదే తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ వచ్చిన పార్టీ నాయకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం చేసి ప్రజల్లో మనుగడ సాగించడానికి వాయిస్ పెంచుతున్నట్లు కనిపిస్తోంది.. అధికారాన్ని కోల్పోయిన తర్వాత వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్‌లకే ఎక్కువగా పరిమితం కావడం, కేవలం పరామర్శలు, ఫంక్షన్లకు అటెండ్ అవుతుండడంతో వైసిపి నాయకుల్లో కూడా కొంత నిరుత్సాహం కనిపిస్తూ వచ్చింది.. రైతు సమస్యలపై ఆందోళనల్లో మాత్రమే కనిపించిన జగన్. ఇలాగే ఉంటే మళ్లీ వైసీపీ పార్టీని 2019 కి ముందు ఉన్నట్టు లైన్లో పెట్టడం కష్టం అనుకున్నారో ఏమో తెలియదు గానీ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై వాయిస్ పెంచి యుద్ధం ప్రకటిస్తున్నట్లు వైసీపీ చేపడుతున్న ఆందోళన బట్టి తెలుస్తోంది. ఇప్పుడు వరకు కేవలం పార్టీ అధ్యక్షుడు జగన్ మాత్రమే మామిడి, మిర్చి రైతులు మద్దతు ధరలపై నేరుగా ఆందోళనల్లో పాల్గొనడం.. విద్యార్థుల పక్షాన ఫీజు పోరు, తల్లికి వందనం లాంటి పార్టీ కార్యక్రమాలకు జగన్ పిలుపునిచ్చినా జిల్లాల్లో నాయకులు మాత్రమే పాల్గొని ఆందోళనలు నిర్వహించారు. ఇప్పుడు ఏకంగా వైసిపి అధ్యక్షుడు జగన్‌తో పాటు పార్టీ నాయకులు గట్టిగా గళం విప్పి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. రుషికొండ ప్యాలెస్‌ను ఎత్తిచూపుతూ వైసీపీపై విమర్శలు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలను ఎత్తిచూపుతూ కూటమి నేతలు తీవ్రస్థాయిలో వైసీపీ అధ్యక్షుడు జగన్ పైన, పార్టీ నాయకులు పైన విమర్శలు చేస్తూనే వస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న ఇప్పటికీ కూడా రుషికొండ ప్యాలెస్ పై కూటమి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నా.. ఇప్పటివరకు వైసీపీలో ఏ ఒక్కరు కూడా గట్టిగా వాయిస్ వినిపించి తిప్పి కొట్టే ప్రయత్నం చేయలేదు.. జగన్ సొంతగా వాడుకోవడానికి ప్యాలెస్ నిర్మించారని ఆరోపణలు. విశాఖ రాజధాని అయితే రిషికొండ ప్యాలెస్ లో సీఎం హోదాలో జగన్ ఉంటారు, జగన్ సోంతానికి వాడుకోవడానికి 500 కోట్లతో ప్యాలస్ లు నిర్మించుకున్నారని కూటమి జోరుగా విమర్శలు చేస్తున్నా ఆ విమర్శలను వైసీపీ తిప్పి కొట్టలేకపోయింది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర తర్వాత కూడా రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో మళ్లీ రాజకీయం రుషికొండ ప్యాలెస్ చుట్టూ తిరగడం మొదలైంది.. ఇప్పటికే రిషికొండ ప్యాలెస్ ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లో పరిశీలించారు. రెండోసారి రిషికొండ భవనాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని నాణ్యత లేకపోవడంతో భవనాల పెచ్చులు ఊడిపోతున్నాయని తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో మళ్లీ రుషికొండ రాజకీయం ఏపీ రాజకీయాల్లో మొదలైంది. ప్రస్తుతం ఎదురుదాడికి సిద్ధమైన వైసీపీ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు రిషికొండ ప్యాలెస్‌ను బూచిగా చూపిస్తూ వైసీపీపై మాటల దాడి చేస్తూనే ఉంది.. అయినా మొదటి నుంచి కౌంటర్ ఇవ్వడానికి వైసీపీ ఆత్మరక్షణలో పడినట్లు కనిపించినా, ప్రస్తుతం ఎదురుదాడి చేయడానికి సిద్ధమైనట్లు కనిపిస్తుంది? వైసిపిలో ఆ పార్టీ ఓటమి తర్వాత ఏ పని మొదలు పెట్టాలన్నా ఎలాంటి విమర్శ చేయాలన్నా, కొన్ని నిర్ణయాలను ప్రజలకు, నాయకులకు చేరవేసే విధంగా చెప్పాలన్న ఠక్కున గుర్తొచ్చే ఒకే ఒక్క నాయకుడు మండలి ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ? బొత్స రిషికొండ భవనాల విషయంలో కూటమి ప్రభుత్వానికి ఘాటుగానే కౌంటర్ ఇస్తూ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి ఆదాయం ఎలా సమకూర్చుకోవాలో లాంటి సలహాలు కూడా ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆదాయం ఎలా సమకూర్చుకోవాలో బొత్స సలహాలు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండ ప్యాలెస్‌ను రెండోసారి పరిశీలించి, అధికారులతో రివ్యూ నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి రిషికొండ ప్యాలెస్ వినియోగంలోకి తీసుకు రావడంపై కొన్ని సిఫార్సులు కూడా చేశారు. ఇలా పవన్ కళ్యాణ్ రిషికొండ భవనాలను పరిశీలించి పెచ్చులు ఊడిపోతున్నాయి అని విమర్శలు చేశారో లేదో క్షణాల్లో రాష్ట్ర ప్రభుత్వం రిషికొండ భవనాలను వినియోగంలోకి తీసుకురావడానికి ముగ్గురు మంత్రులతో కూడిన ఉప సంఘాన్ని నియమించి రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటన చేయడంతో పాటు అసెంబ్లీలో చర్చించి ఏక నిర్ణయం తీసుకుంటామని చెప్పేసింది.. ఇప్పటివరకు కూటమికి ఆయుధంగా మారిన రిషికొండ ప్యాలెస్ భవనాల వినియోగంలోకి తీసుకొచ్చే అంశాన్ని వైసీపీ మెయిన్ టార్గెట్ గా తీసుకుని తన వాయిస్‌ని రైజ్ చేసే పనిలో పడింది. మెంటల్ ఆస్పత్రిగా మార్చాలని అశోక్‌గజపతి సూచన. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రిషికొండ ప్యాలెస్‌ని ఎలా వినియోగంలోకి తీసుకురావాలనే అంశంపై తీవ్రస్థాయిలో విమర్శలపర్వం కొనసాగుతున్న తరుణంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు రుషికొండ ప్యాలెస్ ను మెంటల్ హాస్పిటల్‌గా మారిస్తే బెటర్ అనే సూచన చేశారు.. 450 కోట్లతో నిర్మించిన భవనాలు వృధాగా వదిలేసే బదులు మెంటల్ హాస్పిటల్ గా మార్చి రిషికొండ ప్యాలెస్ ను నిర్మించిన వాళ్లను దానిలో ఉంచితే సరిపోతుందని రాజకీయ విమర్శలు చేశారు. జగన్ ఆ భవనాలను నిర్మించే బదులు ఉత్తరాంధ్రలో సుజల స్రవంతి పథకం పూర్తి చేసి ఉంటే ప్రజలకు మంచి నీటిని అందించే అవకాశం ఉండేదని, కానీ గత ప్రభుత్వం అలా చేయలేదని అశోక్ గజపతిరాజు మండిపడ్డారు. అశోక్ వ్యాఖ్యలపై బొత్స సత్తిబాబు కౌంటర్. గవర్నర్ హోదాలో ఉన్న అశోక్ గజపతిరాజు రాజకీయాలు ఎలా మాట్లాడుతారంటూ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ ఘాటుగా స్పందించారు? రిషికొండ భవనాలను మెంటల్ హాస్పటల్ గా మార్చాలని స్టేట్మెంట్ ఇచ్చిన వాళ్లకే మతిస్థిమితం సరిగ్గా లేనట్లు ఉందని బొత్స తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అసలు గవర్నర్ హోదాలో ఉండి రాజకీయాలు మాట్లాడొచ్చా అని ప్రశ్నిస్తూనే, 450 కోట్లతో నిర్మించిన భవనాలు పెచ్చులుడుతున్నాయని పవన్ కళ్యాణ్ చేత ఎత్తి చూపించే బదులు నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవచ్చు కదా అంటూ పవన్ కళ్యాణ్ ని, ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నారు.. రిషికొండ భవనాలకు ఏ ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించారో కూడా బయట పెట్టాలని బొత్స ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు.. తెరపైకి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యవహారం. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు రిషికొండ భవనాలను ఎలా వినియోగంలోకి తీసుకురావాలో అర్థం కావడం లేదని ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. ఆ క్రమంలో ప్రభుత్వానికి బొత్స సత్యనారాయణ ఓ ఉచిత సలహా కూడా ఇచ్చారు.. రిషికొండ భవనాలను ఖాళీగా ఉంచే బదులు డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కి ఇస్తే సంవత్సరానికి 25 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ఆ నిర్ణయం ఎందుకు తీసుకోవడం లేదని వాయిస్ పెంచి మరి ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుంటే ఇతర రాష్ట్రాలకు వెళ్లి డెస్టినేషన్ మ్యారేజ్ చేసుకున్న ఎంతోమంది రిషికొండ ప్యాలెస్‌పై ఫంక్షన్లు చేయడం వల్ల భారీగా ఆదాయం వస్తుంది అని, ప్రతి సంవత్సరం రిసార్ట్స్ నుండి 8 కోట్ల ఆదాయం వచ్చేది అని పదే పదే చెప్పే కూటమి ప్రభుత్వం తాను ఇచ్చే సలహాలు పాటిస్తే 25 కోట్లు ఆదాయం వస్తుందని సలహాతో.. ప్రభుత్వ విమర్శలకు ఘాటుగా రిప్లై ఇస్తున్నారు. రిషికొండ ప్యాలెస్ మీద వైసీపీ వాయిస్ పెంచుతున్న సమయంలోనే రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యవహారం ఫోకస్ అవుతోంది నుండి ముప్పేట దాడి చేసి టిడిపిని ఇరకటంలో పెట్టడానికి వాయిస్ పెంచి మరి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. సైలెంట్ గా ఉన్న వైసిపి తన వ్యవహార శైలిని మార్చుకుని ముందు ముందు వాయిస్‌ని ఇదేవిధంగా రైజ్ చేస్తుందో లేదా ప్రారంభించి తర్వాత చూసుకుందాంలే అనుకున్నట్లు వదిలేస్తుందో వేచి చూడాలి.

## దూరమైన నేతలు..ఇక దూరమే

విజయవాడ, సెప్టెంబర్ 16, సీపీ అధినేత వైఎస్ జగన్ ఇక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండే నేతలను దూరం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయి పదిహేను నెలలు గడుస్తున్నా ఇంకా చాలా మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. వీరందరి పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తెప్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ యాక్టివ్ గాఉన్న నేతలు ఎవరు? దూరంగా వ్యవహరిస్తున్న నేతలు ఎవరన్న దానిపై జాబితా జగన్ కు చేరినట్లు తెలిసింది. దాదాపు వంద మందికిపైగానే నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిసి జగన్ పార్టీ ముఖ్య నేతల ముందు ఇటీవల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం వారందరికీ తాను చెప్పినట్లుగా చెప్పాలని, దూరంగా ఉండదలచుకుంటే నిక్షేపంగా పార్టీ నుంచి వెళ్లిపోవచ్చన్న సందేశం పంపాలని నేతలకు చెప్పాలని జగన్ సూచించారట. ఈ బాధ్యతను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించినట్లు పార్టీ లో చర్చ జరుగుతుంది. పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండే వారిని తనతో పాటు కార్యకర్తలు కూడా మరోసారి దగ్గరకు తీయరని జగన్ కటువుగానే చెప్పినట్లు తెలిసింది. ఓటమిపాలయ్యామని, గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే టిక్కెట్ ఇస్తామని భావిస్తే అది భ్రమ అవుతుందని, నేతలను మార్చేందుకు కూడా తాను వెనకాడబోమని, అవసరమైతే మరో టర్మ్ అధికారానికి దూరంగా ఉంటాను కానీ, ఇటువంటి నేతలను స్పేర్ చేయనని సీరియస్ గానే హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. రాష్ట్రంలో యూరియా కొరత సమస్య ఉన్నప్పటికీ ఆ నియోజకవర్గాల్లో రైతులతో కలసి ఆందోళనలో పాల్గొనకపోవడం, మెడికల్ కళాశాల ప్రయివేటీకరణపై పెదవి విప్పకపోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన జగన్ కొందరు నేతలు వారు సీనియర్లయినా పక్కన పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. అందులో నలుగురు సీనియర్ నేతలు కూడా ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమ వారసులు ఆ యా నియోజకవర్గాల్లో పోటీ చేస్తారని వారు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా వారసులను కూడా అనుమతించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పినట్లు పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు అన్నారు. దీంతో రానున్న కాలంలో నేతలందరూ బయటకు వస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## ఆ ఎమ్మెల్యేలకు షాక్....

అనంతపురం, సెప్టెంబర్ 16, అనంతపురం పట్టణ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదు. ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో స్థానిక ఎమ్మెల్యే భాగస్వామ్యం ఏ మాత్రం లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు దగ్గుబాటి వంటి నేతలను పక్కన పెట్టేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. కేవలం పదిహేను నెలల్లోనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఏ ఎమ్మెల్యే విషయంలోనూ ఇక ఉదారంగా వ్యవహరించకూడదన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. అందుకు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు తొలుత షాక్ ఇచ్చారని పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. వివాదాన్ని కొని తెచ్చుకుంటున్న ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసైడ్ అయినట్లుంది. అందుకే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు చెందిన నియోజకవర్గంలోనే మూడున్నర లక్షల మందితో భారీ బహిరంగసభ జరిగినా అందుకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలోనూ ఆయనను దూరంగా ఉంచడంతో షాక్ ట్రీట్ మెంట్‌కుచంద్రబాబు రెడీ అయ్యారని పార్టీలో వినికిడి. సూపర్ సిక్స్ – సూపర్‌హిట్ సభ ఏర్పాట్లను అనంతపురం జిల్లాలో ఉన్న మిగిలిన ఎమ్మెల్యేలు ,మంత్రులు, దేవినేని ఉమ, వంటి వారకు మాత్రమే పర్యవేక్షించారు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను ఏ విషయంలోనూ ఇన్ వాల్వ్ చేయకపోవడంతో మిగిలిన ఎమ్మెల్యేలు దారిలో పడతారని చంద్రబాబు ఈ మార్గాన్నిఎంచుకున్నట్లు కనపడుతుం ది. దగ్గుబాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను దూషించడంతో? పాటు నియోజకవర్గంలో పార్టీ నేతలను కలుపుకుని పోకపోవడం కూడా చంద్రబాబు ఆగ్రహానికి కారణమని అంటున్నారు. పిలిచి టిక్కెట్ ఇచ్చినా, తొలిసారి ఎమ్మెల్యేల అయిన తర్వాత పార్టీలో సీనియర్ నేతలను దూరంగా పెడుతుండటంతో పాటు వివాదాల్లో చిక్కుకోవడంతో దగ్గుబాటి ప్రసాద్ ను అనేక సార్లు చంద్రబాబు హెచ్చరించారు

## జనసేనను గాడిన పెట్టేశారా

కాకినాడ, సెప్టెంబర్ 16, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సొంత పార్టీలో ప్రక్షాళన చేపట్టారు. ఒకరు ఇన్ ఛార్జిగా ఉంటే ఇబ్బందులు వస్తున్నాయని ఆయన గ్రహించారు. అంతేకాదు పిఠాపురం నియోజకవర్గం జనసేనలో గ్రూపులుగా తయారవ్వడంపై కూడా పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆధిపత్యం కోసం వినియోగించుకుంటే అందరం ఇబ్బంది పడతామని హెచ్చరించారు. ఒకరు ఇన్ ఛార్జిగా వ్యవహరించడం వల్లనే





ఇలా జరుగుతుందని భావించిన పవన్ కళ్యాణ్ ఇక పిఠాపురం నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా అందుకు ఫైవ్ మెన్ కమిటీని నియమించారు.. పిఠాపురం నియోజకవర్గంలో ఇక ఏ నిర్ణయమైనా సరే ఫైవ్ మెన్ కమిటీ కూర్చుని నిర్ణయం తీసుకునేలా ఏర్పాటు చేశారు. కాకినాడ పార్లమెంటు సభ్యుడు ఉదయ్ శ్రీనివాస్ ఎమ్మెల్సీ పిడు గు హరిప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులను ఇన్ ఛార్జులుగా నియమించారు. దీంతో ఇప్పటివరకూ అనేక గ్రూపులుగా ఉన్నవారంతా ఒక్కటయి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఉపకరిస్తుందని పవన్ కళ్యాణ్ అంచనా వేశారు. ఉప ముఖ్యమంత్రిగా తాను పిఠాపురం నియోజకవర్గంపై పూర్తి స్థాయి దృష్టి పెట్టడం లేదు కనుక ఇప్పటి వరకూ మర్రెడ్డి శ్రీనివాసరావు ఇన్ ఛార్జిగా వ్యవహరించారు.. అయితే మర్రెడ్డి శ్రీనివాసరావు ఏకపక్ష నిర్ణయాలతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల జరిగినసమావేశంలో పవన్ కళ్యాణ్ కు జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో? వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలిసింది. ఒకరిచేతిలో పవర్ ఉండే కంటే ఐదుగురు కలసి తీసుకునే నిర్ణయాలు ఆలోచించి అందరికీ నచ్చేలా ఉంటాయని భావించిన పవన్ కళ్యాణ్ ఐదుగురితో ఒక కమిటీని నియమించారు. పిఠాపురంలో గెలిచారు పవన్ కళ్యాణ్. రాష్ట్రస్థాయిలో మంత్రి పదవులతో పాటు డిప్యూటీ సీఎం హోదాలో ఉండడంతో తరచూ పిఠాపురం రావడానికి కుదరదు. అందుకే నియోజకవర్గ ఇన్చార్జిగా మర్రెడ్డి శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు. అయితే శ్రీనివాసరావు పార్టీ శ్రేణులను కలుపు కెల్లడం లేదన్న విమర్శ ఉంది. ఇటీవల జనసేన సమావేశంలో పవన్ కు స్థానిక నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ఈ ఫిర్యాదులు పెరగడంతో ఐదుగురు నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇకనుంచి జనసేన కార్యక్రమాలన్నీ చేబ్రోలు లోని పవన్ నివాసం నుంచి నిర్వహించనున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు క్యాంప్ ఆఫీసులో జనసేన కార్యకలాపాలు జరిగేవి. అయితే ఒక్కసారిగా పిఠాపురం జనసేనలో అనేక రకాల పరిణామాలు చోటు చేసుకోవడం విశేషం. దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. పార్టీని గాడిలో పెట్టేందుకేనని జనసేన వర్గాలు చెబుతున్నాయిఇక తాజాగా పార్టీ పిఠాపురం నియోజకవర్గంలో జనసేన కార్యక్రమాలను చేబ్రోలులోని పవన్ కళ్యాణ్ నివాసం నుంచే నిర్వహించాలని డిసైడ్ చేయడం కూడా ఆయన తీసుకున్న కీలక నిర్ణయంగా చెప్పాలి. మర్రెడ్డి పిఠాపురంలో ఏర్పాటు చేసుకున్న పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసి చేబ్రోలు నుంచి నిర్వహించాలన్న ఆదేశాలతో ఇప్పటికైనా పిఠాపురం నియోజవర్గంలో జనసేన గాడినపడుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## లిక్కర్ కేసులో మరో చార్జిషీట్..

తిరుపతి, సెప్టెంబర్ 16, ఏపీ మద్యం కుంభకోణ కేసులో సిట్ 86 పేజీల మూడో అదనపు చార్జ్‌షీట్ దాఖలు చేసింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ లు లిక్కర్ స్కామ్‌లో కీలకంగా ఎలా వ్యవహరించారో ఇందులో వివరించినట్లుగా తెలుస్?తంది. ముఖ్యంగా మద్యం ముడుపుల రవాణా, పంపిణీ , సంబంధిత అక్రమ కార్యకలాపాల గురించి వివరాలను ఈ చార్జిషీట్‌లో పొందు పరిచారు. ఇది కేసు దర్యాప్తులో మరో ముందడుగుగా భావిస్తున్నారు.జూలై 19, 2025న 300 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఆగస్టు 11, 2025న 200 పేజీల రెండో చార్జ్‌షీట్, ఇప్పుడు 86 పేజీల మూడో అదనపు చార్జ్‌షీట్ కోర్టులో నమోదు చేసింది. ఈ చార్జ్‌షీట్‌లో మద్యం ముడుపుల రవాణాలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని, అతని సహాయంతో వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ముడుపులను అక్రమంగా తీసుకొచ్చి పంపిణీ చేశారని పేర్కొంది. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఏపీ సరిహద్దులకు రూ.8.20 కోట్ల నగదును బాలాజీ తీసుకొచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మద్యం సిండికేట్‌లో ముడుపుల సేకరణ, దాచిపెట్టడం, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చడంలో పాలుపంచుకున్నారని, అతని పీఏలు నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ఈ ప్రక్రియలో సహకరించారని సిట్ వెల్లడించింది. వెంకటేష్ నాయుడు చెవిరెడ్డి మిత్రుడిగా ఈ కార్యకలాపాల్లో ముఖ్య పాత్ర పోషించారని సిట్ తేల్చింది. ఈ నలుగురిలో పరారీలో ఉన్న ఇద్దర్ని ఇండోర్‌లో సిట్ అధికారులు అరెస్టు చేశారు. చెవిరెడ్డి , వెంకటేష్ నాయుడ్ని శ్రీలంకకు వెళ్తూండగా బెంగళూరులో అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం కేసులో 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. ఇప్పటికి ఈ కేసులో సిట్ దర్యాప్తులో 268 మంది సాక్షులను విచారించగా, రూ.62 కోట్లు సీజ్ చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాల డేటా, కాల్ రికార్డులు, గూగుల్ టేక్‌అవుట్ సమాచారం వంటి ఆధారాలు చార్జ్‌షీట్‌లో సాక్ష్యాలుగా ప్రవేశ పెట్టారు.

## కొడుకు, కూతురు మధ్య విజయమ్మ

కడప, సెప్టెంబర్ 16,విజయమ్మ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణిగా ఉమ్మడి రాష్ట్రానికి సుపరిచితం. భర్త ఉన్నంతవరకు రాజకీయాల కోసం మాట్లాడలేదు విజయమ్మ. భర్త ఏనాడైతే మరణించారో నాటి నుంచి ఆమె బయటకు వచ్చారు. ముందుగా కుమారుడి కోసం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించారు. తన అభ్యర్థనను తిరస్కరించడంతో వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పార్టీకి అన్నీ తానై వ్యవహరించారు. చివరకు ఆ పార్టీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేశారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఊరు వాడ ప్రచారం కూడా చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తన అన్న జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటూ వచ్చిన షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు విజయమ్మ. తర్వాత షర్మిలకు అండగా నిలిచారు. అదే షర్మిల ఏపీ రాజకీయాల కు రావడంతో విజయమ్మ ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. అయితే ఆ కుటుంబంలో తలెత్తింది రాజకీయ విభేదం కాదు.. వ్యక్తిగత ఆస్తి వివాదాల్లో మాత్రమే వారి మధ్య విభేదాలు రాజకీయ వైరానికి దారితీసాయని తాజా పరిస్థితులు తెలుస్తున్నాయి.సరస్వతి పవర్ ఇండస్ట్రీకి సంబంధించిన భూముల విషయంలో కోర్టు వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆమె చెన్నై నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. అయితే తన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ మైలేజీ కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించడం విశేషం. చెల్లెలు షర్మిల తో ఆయనకు రాజకీయం కలహాలను పరిష్కరించుకునేందుకే.. జగన్మోహన్ రెడ్డి ఎన్సీఎల్టీ హైదరాబాద్ బెంచ్ లో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. సరస్వతీ పవర్ లిమిటెడ్ లో వాటాల బదలాయింపు, రిజిస్టర్ లో వాటాదారుల పేర్ల మార్పుపై ఎన్సీఎల్టీ హైదరాబాదులో ఇదివరకే జగన్ పిటిషన్ దాఖలు చేయడం చేశారు. అయితే తాజాగా విజయమ్మ మాత్రం.. ఆ ఇద్దరూ తన పిల్లలు కావడంతో వారి రాజకీయ గొడవల్లో చిక్కుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వివాదానికి కార్పొరేట్ రంగు పులిమి జగన్ తన రాజకీయ మైలేజీకి వాడుకోవడం విచారకరమని వాపోయారు. గిఫ్ట్ డీడ్ లు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒప్పందం అని.. చట్ట ప్రకారం దానికి ప్రాధాన్యమవుతుందన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రైవేటు, వ్యక్తిగత వివాదాలకు కార్పొరేట్ రంగు అద్ది తమ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని విజయమ్మ పేర్కొన్నారు.ప్రస్తుతం విజయమ్మ విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు కుమార్తెకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తున్నారు. అలాగని కుమారుడు జగన్మోహన్ రెడ్డిని విడిచి పెట్టుకోవడానికి ఇష్టపడడం లేదు. అయితే ఆమె పరిస్థితిని చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. చెన్నై కోర్టులో తాజాగా ఆమె చేసిన ఆరోపణలు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డిని పూర్తిగా తప్పు పట్టినట్టు కనిపిస్తున్నారు. కానీ అదే జగన్మోహన్ రెడ్డితో కుటుంబ వేడుకలు పంచుకుంటున్నారు. దగ్గరకు తీసుకుని ఆత్మీయతను పంచుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం షర్మిల తో కలిసి నడుస్తున్నారు. ఆమెకు సింహభాగం ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. ఒక్కటి మాత్రం నిజం.. పిల్లల మూలంగా విజయమ్మ పూర్తిగా డిఫెన్స్ లో పడ్డారు. ఏం చెయ్యాలో పాలు పోలేని స్థితిలో ఉన్నారు.



## బోధన సమయాన్ని హరిస్తున్న అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని రద్దు చేయాలి... ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్...




విభారే న్యూస్ సెప్టెంబరు 16 ఎమ్మిగనూరు..రాష్ట్ర సంఘ పిలుపుమేరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎమ్మిగనూరు జోనల్ శాఖ ఆధ్వర్యంలో నిరసన వారం లో భాగంగా ఎమ్మిగనూరు పాత తాలూకా కేంద్రంలో మండల అధ్యక్షులు టి శ్రీనివాసులు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి నాటూర్ రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన సమయాన్ని హరిస్తున్న అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి తప్పించి తరగతిగదులకు పరిమితం చేయాలని తెలిపారు. జిల్లా పూర్వ అధ్యక్షులు ఏపీ వీరన్న మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని అన్ని రకాల ఆర్థిక బకాయాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు పాపన్న, కాసింజి లు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ వారికి కేంద్రమేమో 57ను తక్షణమే అమలుచేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని కోరారు. జిల్లా పూర్వ అధ్యక్షులు ఎండి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యమస్తు లో భాగంగా అందరికీ 25 లక్షల దాకా వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించే విధానాన్నే ఉద్యోగులకు కూడా అమలు చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు మెమరాండం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పరశురాముడు, రాఘవరెడ్డి తెలుగు శ్రీనివాసులు రామన్న మునుస్వామి కృష్ణయ్య శెట్టి బి ఎన్ ప్రవీణ్ మా తిమ్మప్ప జట్టప్ప వీరశేఖర్ సోమప్ప వీరేష్ శ్రీధర్ మల్లికార్జున మురళీకృష్ణ బసవరాజు నాగరాజు నాయక్ షాకీరు షరతు శివ రాము చాంద్ బాషా జెవి కృష్ణ సుధాకర్ బాబు వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు

## ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదే..




విభారే న్యూస్ సెప్టెంబరు 16 ఎమ్మిగనూరు..మంగళవారం రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదోని దగ్గర మెడికల్ కాలేజీని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, పార్టీ పార్లమెంటు రాష్ట్ర కార్యదర్శి కే జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, పరిశీలించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోని దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గరకు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది, ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా అయినవని మిగిలిన కాలేజీలు దాదాపు పూర్తిగా కావస్తున్నాయని ఆదోని మెడికల్ కాలేజ్ కు 400 కోట్లతో ఏర్పాటు చేశారని ఇప్పటికే 102 కోట్లు మెడికల్ కాలేజ్ కు ఖర్చుపెట్టారని, ఈ కాలేజీలు సంవత్సరానికి 150 సీట్లు ప్రకారం ఐదు సంవత్సరాలకి 750 మంది విద్యార్థులు ఇక్కడ చదవచ్చు అని,ఈ ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తి ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఇక్కడ వైద్యం అందుతుందని ఉద్దేశంతో ఇక్కడ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని,అలాంటి కాలేజీని ఈ కూటమి ప్రభుత్వం పశువులు దొడ్డిగా మార్చారని, ఇలాంటి కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదల ప్రజలకు విద్య వైద్యం దూరం చేయాలనే దురుద్యోషంతో కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జీవోను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టించి విద్య వైద్యం పేదలకు అందించాలని లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వము ద్వారా పేద విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు,ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటెల్ ఏ 90 లిమిటెడ్ ఎడిషన్ మిలిటరీ గ్రేడ్ ప్రొటెక్షన్ ( ఎంఐ ఎల్ - ఎస్.టి.డి -810 హెచ్)తో, ?7,000 లోపు సెగ్మెంట్లో తొలి స్మార్ట్ఫోన్

విభారే. న్యూస్ నెట్వర్క్. సెప్టెంబర్ 15 దుమ్ము, నీరు మరియు డ్రాప్ రెసిస్టెన్స్ యొక్క 3పి వాగ్దానంతో మిలిటరీ-గ్రేడ్ కఠినతను మిళితం చేస్తుంది, ఇది సబ్ 10కె విభాగంలో అత్యంత మన్నికైన స్మార్ట్ఫోన్లలో ఒకటిగా నిలిచింది? సూపర్ అద్భుతమైన కెమెరా గ్రిడ్ మరియు అధునాతన ఎఐ ఫీచర్లతో, ఇది అందుబాటులో ఉండే ధర వద్ద ప్రీమియం స్టైల్ మరియు పనితీరును అందిస్తుందిసెప్టెంబర్ 2025: ఐటెల్ ఈ రోజు ఏ 90 లిమిటెడ్ ఎడిషన్ స్మార్ట్ఫోన్ను అధికారికంగా ఆవిష్కరించింది. స్టైల్ మరియు మన్నికను సమన్వయం చేస్తూ రూపొందించబడిన ఈ పరికరం, అల్ట్రా-టఫ్ మిలిటరీ గ్రేడ్ రక్షణతో పాటు సొగసైన ప్రీమియం కెమెరా గ్రిడ్ డిజైన్ను మేళవిస్తూ, సబ్ ?7కె విభాగంలో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది. ఐటెల్ ఏ 90 లిమిటెడ్ ఎడిషన్ యొక్క ప్రధాన ఆకర్షణ దాని విజువల్ స్ట్రైకింగ్ కెమెరా డెకో, ఇది ఫోన్కు ప్రత్యేకతను జోడిస్తూ “మ్యాక్స్ స్వాగ్” లుక్ను అందిస్తుంది. దాని దృఢత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, ఈ స్మార్ట్ఫోన్ ఐటెల్ యొక్క 3పి ప్రామిస్ ? దుమ్ము, నీరు మరియు డ్రాప్స్ నుండి రక్షణను అందిస్తుంది. ఎం90 స్మార్ట్ఫోన్ ఐ పి 54 రేటెడ్ ప్రొటెక్షన్తో రూపొందించబడింది, ఇది వర్షం, దుమ్ము మరియు అప్పుడప్పుడు చిందటం వంటి ప్రతిరోజు సవాళ్లకు సూపర్ రెసిస్టెంట్గా ఉంటుంది. ముఖ్యంగా, ఈ స్మార్ట్ఫోన్ ఎం ఎంఐ ఎల్ ఎస్టిడి-810 హెచ్ ధృవీకరణతో మిలిటరీ గ్రేడ్ మన్నికను కలిగిన సెగ్మెంట్లోని తొలి స్మార్ట్ఫోన్, కఠినమైన పరిస్థితుల్లో కూడా విశ్వసనీయతను అందించే ఏకైక డివైజ్గా నిలుస్తోంది.ఐటెల్ ప్రకటించిన కొత్త ఏ 90 లిమిటెడ్ ఎడిషన్ స్మార్ట్ఫోన్లో ప్రత్యేకంగా ఐవానా ? ఐటెల్ యొక్క సూపర్ ఇంటెలిజెంట్ ఎ అసిస్టెంట్ను కలిగివుంది. ఇది వినియోగదారుల రోజును మరింత సులభతరం చేసి, జీవన శైలిని సౌకర్యవంతంగా మార్చేలా రూపొందించబడింది, ముఖ్యంగా ఉప-?7ఐ విభాగంలో అరుదుగా లభించే ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ స్మార్ట్ఫోన్ రెండు డైనమిక్ ర్యామ్ వేరియంట్లు ? 3ఉః ర్యామ్ (?6,399) మరియు 4ఉః ర్యామ్ (?6,899) లో అందుబాటులో ఉంది, మరియు దేశవ్యాప్తంగా రిటైల్ స్టోర్లలో లభ్యం అవుతుంది. వినియోగదారుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తూ, ఐటెల్ ఈ డివైస్తో 100 రోజుల్లో ఉచిత స్క్రీన్ రీప్లేస్మెంట్ సౌకర్యాన్ని అందిస్తోంది ? ఇది భారత మార్కెట్లో ఐటెల్కే ప్రత్యేకమైన విశ్వసనీయత.ఈ ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. అరిజీత్ తలపాత్రా, సిఇఒ, ఐటెల్ ఇండియా ఇలా అన్నారు, “మన్నిక అనేది కేవలం దృఢత్వం మాత్రమే కాదు, ప్రతి క్షణంలోనూ విశ్వసనీయతకు సంబంధించినది. మా కుటుంబానికి తాజా అదనంగా వచ్చిన ఏ 90 లిమిటెడ్ ఎడిషన్ స్మార్ట్ఫోన్, జీవితంలోని రోజువారీ సవాళ్లను తట్టుకునేలా రూపొందించబడింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యీకరించాలనే మా నమ్మకాన్ని ఇది బలంగా ప్రతిబింబిస్తుంది. మిలిటరీ గ్రేడ్ మన్నికతో కూడిన ఏ 90 లిమిటెడ్ ఎడిషన్, రాజీపడని దృఢత్వంతో స్టైలిష్ ఉత్పత్తులను కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించబడింది. మా ఉత్పత్తి యొక్క ప్రధాన హైలైట్ ? 3పి ప్రామిస్: దుమ్ము రక్షణ, నీటి రక్షణ మరియు డ్రాప్ రక్షణ. ఆవిష్కరణలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండే ఐటెల్, భారత వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ పరికరం ద్వారా మా అచంచలమైన దృష్టి మరియు నిబద్ధతను మరోసారి స్పష్టంగా చూపిస్తోంది.”ఏ 90 లిమిటెడ్ ఎడిషన్లో 6.6-అంగుళాల 90 హెచ్ జెడ్ హెచ్డి + డిస్ప్లే మరియు డిటిఎస్ ఆధారిత లీనమయ్యే సౌండ్ టెక్నాలజీ ఉన్నాయి, ఇవి శక్తివంతమైన రంగులు,





స్పష్టమైన క్లారిటీ మరియు మృదువైన విజువల్స్తో వినియోగదారులను అలరించేలా ఇంజనీరింగ్ చేయబడ్డాయి. ఆల్వేస్-ఆన్ డిస్ప్లే మరియు డైనమిక్ బార్ వంటి అదనపు ఫీచర్లు, వినియోగదారులను బ్యాటరీ స్థితి, కాల్స్, నోటిఫికేషన్లు మరియు మరిన్నింటితో నిరంతరం కనెక్ట్గా ఉంచుతాయి. ఫోటోగ్రఫీ ఆసక్తి గల వారికి, 13ఓఖ రియర్ కెమెరా అధునాతన ఇమేజ్ ప్రాసెసింగ్ మరియు స్లైడింగ్ జూమ్ బటన్తో మెరుగుపరచబడింది. ఇది సహజమైన చిరునవ్వుల నుండి మైమరిపించే సూర్యాస్తమయాల వరకు ప్రతిదీ అద్భుతమైన వివరాలతో సులభంగా బంధించేందుకు అనుమతిస్తుంది. కొత్త స్లైడింగ్ జూమ్ బటన్ వలన, ఒక చేతితోనే త్వరితంగా జూమ్ చేసి తక్షణ స్నాప్షాట్లు తీసుకోవడం సాధ్యమవుతుంది.

## స్వచ్ఛతే సేవ నంద్యాలలో స్వచ్ఛతా హి సేవ-2025 మహోత్సవం”

### సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పట్టణమంతా శుభ్రతా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-:దేశవ్యాప్తంగా పరిశుభ్రతా పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడు తున్న “స్వచ్ఛతా హి సేవ?2025” కార్యక్రమాలు నంద్యాలలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి వార్డు, ప్రతి వీధి, ప్రతి కాలనీలో శు భ్రతా తరంగం అలముకోనుంది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ ? “పట్టణ ప్రజలందరూ ఒక కుటుంబ సభ్యుల్లా ముందుకు వచ్చి, నంద్యాలను పరిశు భ్ర పట్టణంగా తీర్చిదిద్దాలి. స్వచ్ఛ భారత్, శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ అనేది కల కాదు, మనందరం కృషి చేస్తే వాస్తవం అవుతుంది” అని పిలుపుని చ్చారు.కార్యక్రమ ముఖ్యాంశాలుప్రతి వార్డులో ప్రత్యేక శుభ్రతా డ్రైవ్లుచెత్త నిర్మూలన, మురుగు కాలువల శు భ్రపరిచే పనులుపాఠశాలలు,




కాలేజీల విద్యార్థులతో అవగాహన ర్యాలీలుప్లాస్టిక్ వ్యతిరేక ప్రచార యాత్రలుపచ్చదనం పెంపు కార్యక్రమాలు ప్రజలకు పిలుపుమున్సిపల్ అధికారులు, చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్లు, వార్డు కౌన్సిలర్లు, కో?ఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. “ఈ పది రోజులు మనందరి కృషి వల్ల, రాబోయే తరాలకు పరిశుభ్ర నంద్యాల కానుకగా మిగిలిపోతుంది’’ అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. గాంధీజీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా ఈ ‘‘స్వచ్ఛతా హి సేవ?2025’’ కార్యక్రమాలు ఘనంగా ముగియనున్నాయి.“బాపూజీ బాటలో నడుస్తూ పరిశుభ్రతే నిజమైన సేవ అని మనందరం నిరూపిద్దాం” అని కమిషనర్ పిలుపునిచ్చారు.


## మోదీ పుట్టినరోజు మహోత్సవం

### నంద్యాలలో బిజెపి సేవా తుఫాన్ - అభిరుచి మదు నేతృత్వంలో వైభవం

### సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహా సేవా పర్వం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 16-ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పుట్టిన రోజు సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి సేవా పక్షవారోత్సవం పేరిట విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ మహా సేవా పర్వానికి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మదు నేతృత్వం వహిస్తున్నారు.జిల్లా కార్యశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ? “మోదీ గారి సేవా తత్వాన్ని ప్రజల్లోకి చేర్చేందుకు ప్రతి కార్యకర్త నిబద్ధతతో కృషి చేయాలి. సేవే మాకు పండుగ, సేవే మాకు శక్తి” అని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 17న ప్రధాన ఆకర్షణలు”మోదీకి ఘనమైన పాలాభిషేకం” “రక్తదాన శిబిరాలు ? యువతలో ఉత్సాహం” ప్రభుత్వ ఆసుపత్రిలో వీల్చైర్లు పంపిణీపేదలకు పాలు, బెడ్లు, పండ్లు, దుప్పట్లు పంపిణీమహిళలకు చీరల పంపిణీ. ఉంటుందని తెలిపారు. “స్వచ్ఛతా అభియాన్” పాఠశాలలు, ఆసుపత్రులు, దేవాలయాలు, పార్కుల్లో శుభ్రతా కార్యక్రమాలు”కార్యకర్తల ఏకతా ప్రదర్శన” 36 మంది మండల అధ్యక్షులు, 7 మంది అసెంబ్లీ కన్వీనర్లు, 17 మంది జిల్లా కమిటీ సభ్యులు ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొననున్నారు. జిల్లా నలుమూలల నుంచి వందలాది కార్యకర్తలు వచ్చి సేవా తుఫాన్కు బలం చేకూరుస్తున్నారు.”అభిరుచి మదు పిలుపు”-“ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని ప్రజల కోసం సేవా పండుగగా మార్చుదాం. పేదల కళ్లలో ఆనందం పూయించడం, అవసరమైన వారికి అండగా నిలవడం ? అదే మోదీకి నిజమైన బహుమతి” అని జిల్లా అధ్యక్షుడు అభిరుచి మదు పిలుపునిచ్చారు





## స్త్రీ శక్తి పథకం బహుళ ప్రజాదరణ పొందినది..

### కడప జోనల్ చైర్మన్, ఎంపీ తదితరుల సమావేశం..




విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16..మంగళవారం రోజు పార్లమెంటు సభ్యులు బస్తీపాటి నాగరాజు, ఏ.పి.యస్.ఆర్.టి.సి., కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు, కర్నూలు బస్టాండు లోని స్టేషన్ మేనేజరు చాంబర్ లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి పథకం బహుళ ప్రజాదరణ పొందిందని, కర్నూలు జిల్లా పరిధిలోని 5 బస్టాండులలో ప్రయాణీకుల సౌకర్యార్థం మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ,స్త్రీ శక్తి పథకం ద్వారా కర్నూలు జిల్లా పరిధిలో ప్రతి రోజు దాదాపు 40 వేలమంది మహిళలు లబ్ది పొందుతున్నారని, ఒక్క కర్నూలు జిల్లాకు సంబంధించే, దాదాపు రోజు 17 లక్షల రూపాయలు భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని, ప్రతి ఒక్క మహిళ స్త్రీ శక్తి పథకాన్ని హర్షిస్తున్నారని, ఇంత మంచి పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ పెరిగిన రద్దీ దృష్ట్యా ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు.అనంతరం పూల నాగరాజు బస్టాండులోని ప్రయాణీకులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్టాండులోని వసతుల నిర్వహణ పట్ల జోనల్ చైర్మన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ ఛీఫ్ ట్రాఫిక్ మేనేజరు శ్రీమతి సుధారాణి, కర్నూలు-2 డిపో మేనేజరు శర్మ పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**